ఇంటింటా రామయ్య అక్షింతల పంపిణీ

నిర్మల్ అర్బన్, జనవరి 7 : అయోధ్య రాములోరి అక్షింతలను నిర్మల్ పట్టణం లోని శాంతినగర్ జర్నలిస్ట్ కాలనీలో ఆదివారం కాలనీ అధ్యక్షుడు పూదరి తిరుపతి ఆధ్వర్యంలో ఇంటింటా పంపిణీ చేశారు. ముందుగా మహిళలు మంగళహారతులతో హౌజింగ్ బోర్డు కాలనీలోని రామాలయం వరకు తరలివెళ్లి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్షింతలతో ఊరేగింపుగా తరలివచ్చి, ఇంటింటా తిరుగుతూ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

భైంసా మండలంలో..

భైంసాటౌన్, జనవరి 7 : మండలం లోని ఇలేగాం, గుండేగాం గ్రామాల్లో అక్షింతల ఊరేగింపు గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. పిల్లలు జానకీరాముడు, లక్ష్మణుడు, ఆంజనేయుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. ఇంటింటా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిర్మల్ అర్బన్ : మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

భైంసా టౌన్ : దేవుళ్ల వేషాధారణలో ఇలేగాం చిన్నారులు

శిశు మందిరాలు సంస్కృతికి నిలయాలు

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, జనవరి 7 : శిశు మందిరాలు సంస్కృతికి నిలయాలని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఆదివారం ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల విభాగ్ స్థాయి ఖేల్‌కూద్ పోటీల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు నైతిక విలువలు, దేశభక్తిని పెంపొందించే అంశాలతో కూడిన విద్య అందించాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, సోలంకి భీమ్‌రావు, సాంబ్లీ రమేశ్, పట్టణ సీఐ శ్రీనివాస్, దామోదర్ రెడ్డి, నగేశ్, శ్రీనివాస్ రావు, కృష్ణదాస్, రామకృష్ణ గౌడ్, మహిపాల్, కుంట కాశీనాథ్, తూమోల్ల దత్తాత్రి, అల్లకొండ రాజేశ్వర్, మిట్టీ గోపాల్, పెండెపు కాశీనాథ్, కాండ్లి సాయినాథ్, మల్లేశ్, దిగంబర్, ప్రధానోపాధ్యాయులు భోజన్న, దేవేదర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తపస్ క్యాలెండర్ ఆవిష్కరించారు. పట్టణ సీఐ శ్రీనివాస్, తపస్ నాయకులు రాజేశ్వర్, నవీన్, దీరజ్, రాజేశ్వర్, బాపుజీ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

భైంసా, జనవరి 7 : భైంసా పట్టణం లోని తన నివాసంలో ఎస్టీయూ టీఎస్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షుడు భూమన్న యాదవ్, కార్యదర్శి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాంపల్లి నాగభూషణ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రావు, రమేశ్, గణపతి, రామాగౌడ్, గంగాధర్ బోస్లే, నారాయణ, జాడే లక్ష్మణ్, గంగాధర్, అక్సర్ హైమద్, శ్రీనివాస్, శంకర్, శ్రీనివాస్, పరమేశ్వర్, రవి జాదవ్, సాయినాథ్, నాగారావు, పవన్, బాలాజీ, సుభాష్ పటేల్, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్స్

గోల్డ్ మెడల్స్ సాధించిన అల్ఫోర్స్ విద్యార్థులు

భైంసా, జనవరి 7 : రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో విక్టరీ శోటోకన్ కరాటే వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెమోరియల్ ఆఫ్ ఇండియన్ ఫ్రీడమ్ ఫైటర్ 16వ జాతీయస్థాయి ఆల్ స్టైల్ ఓపెన్ చాంపియన్ షిప్‌లో భైంసా పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. అండర్-10 విభాగంలో సయ్యద్ తోసిఫ్ (గోల్డ్ మెడల్), అఫ్జలుద్దీన్ (గోల్డ్ మెడల్), కేదార్‌నాథ్ (గోల్డ్‌మెడల్), దశరథ్ (బ్రాంజ్ మెడల్) సాధించారు. కాగా వారికి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేంధర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

ధాన్యం నిల్వలో జాగ్రత్తలు తప్పనిసరి

- ఏర్పాట్లు చేసుకుంటున్న అన్నదాతలు
- 12 శాతం తేమ ఉండే వరకు ఆరబెట్టాలి
- మెళకువలు పాటించాలి
- రైతులకు సూచిస్తున్న అధికారులు

సంచుల్లో నిల్వ చేసిన వడ్లు

భైంసాటౌన్, జనవరి 7 : రైతు ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంటను సకాలంలో కోసి కల్లాలకు చేర్చడం ఒక ఎత్తైతే.., సకాలంలో నూర్పిడి చేసి, ధర వచ్చినప్పుడు అమ్ముకునేందుకు తీసుకునే జాగ్రత్తలు మరో ఎత్తు. కాగా, జిల్లాలో ఈ వానకాలంలో వరి ధాన్యం దండిగా పండింది. దాన్ని రక్షించుకునేందుకు రైతులు పలు విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమయంలో సరైన పద్ధతులు పాటించకపోతే ఏడాది పొడవునా దాచే ధాన్యం దెబ్బతింటుంది. రైతన్న కష్టమంతా వృథా అయి ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుంది. అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఏవో రాంచందర్ నాయక్ పలు సూచనలు చేశారు.

నూర్పిడిలో జాగ్రత్తలు..

- నూర్పిడి చేసిన ధాన్యాన్ని 12 శాతం తేమ ఉండే వరకు ఆరబెట్టాలి.
- రసాయన ఎరువులను ధాన్యంపై నేరుగా పిచికారీ చేయకూడదు.
- ఇలా చేస్తే విషప్రభావం ఎక్కువగా ఉండి ఆరోగ్యాలు దెబ్బంటాయి.
- ధాన్యంపై కీటకాలు, పురుగులు ఆశించకుండా వేప ఆకులు, సీతాఫలం గింజలు, వెల్లుల్లి, ఉసిరి గింజలను పొడి చేసి 2 శాతం వరకు పొడిని ధాన్యంలో కలపాలి.
- ఇలా చేస్తే 8 నెలల వరకు ధాన్యంలో పురుగు చేరకుండా ఉంటుంది.
- ఉత్తరేణి, ఉమ్మెత్త, మిరప, వేప ఆకులను ధాన్యం బస్తాల్లో కలిపి ఉంచినా నాలుగు నెలల వరకు ధాన్యంలో పురుగు చేరదు.

గోదాముల్లో ధాన్యం నిల్వ జాగ్రత్తలు..

- గోదాముల్లో ధాన్యం నిల్వ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
- గోదాములో నేలపైన, గోడలకు, పైకప్పులకు రంధ్రాలు లేకుండా చూసుకోవాలి.
- తుఫాను గాలులకు పై కప్పులు ఎగిరిపోకుండా ముందుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
- రంధ్రాలు ఉంటే సిమెంటుతో పూడ్చాలి.
- ధాన్యం నిల్వకు పాత గోనె సంచులను ఎక్కువగా ఉపయోగించరాదు.
- గోనె సంచులను ముందుగా రెండు మిల్లీ లీటర్ల మలాథియాన్ మందును లీటరు నీటిలో కలిపి 10 నిమిషాలు మందు ద్రావణంలో నానబెట్టి ఎండలో ఆరబెట్టాలి.
- గోదాము గోడలకు, నేలపై పురుగు ఆశించకుండా 10 మిల్లీ లీటర్లు మలాథియాన్ మందును గానీ, 7 మిల్లీ లీటర్లు డైక్లోర్‌వాస్ మందును గానీ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.
- చెక్కబల్లలపై ధాన్యం బస్తాలు వేసుకుంటే తేమ తగలకుండా ఉంటుంది.
- వర్షపునీరు గోదాముల్లోకి రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
- ఎక్కువ కాలం ధాన్యం నిల్వ ఉంచకుండా సకాలంలో అమ్ముకుంటే రంగు మారదు. దిగుబడితో పాటు నాణ్యత ఉంటుంది.
- బస్తాలను 1-2 అడుగుల ఎత్తులో చెక్కబల్లలు, అరుగుల మీద వేస్తే భూమిపై ఉన్న తేమ లాక్కోదు.

అకాల వర్షాలకు పంట తడిస్తే..

- గాలి వర్షాలకు పండిన పంట నేలకొరిగితే వెంటనే వరి పంటను నిలబెట్టి కట్టలుగా కట్టాలి.
- కోసిన వరి తడిస్తే ఎండ తగిలేలా తడి ఆరేలా ఆరబెట్టాలి.
- గింజ మొలకెత్తకుండా 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేయాలి.
- తడిచిన ధాన్యం ఆరబెట్టడానికి వీలుకాకపోతే మొలకెత్తకుండా క్వింటాల్ ధాన్యానికి కేజీ ఉప్పు, 20 కేజీల పొడి ఊకను కలిపి చల్లితే మొలకెత్తకుండా జాగ్రత్తపడచ్చు.

వడ్లను ఆరబోస్తున్న రైతు

మెళకువలు పాటించాలి..

గ్రామాల్లో ప్రస్తుతం నూర్పిడి యంత్రాలు, ట్రాక్టర్లు, ఎడ్ల సాయంతో ధాన్యాన్ని జోరుగా నూర్పిడి చేస్తున్నారు. రైతులు ఆ ధాన్యాన్ని భద్రపరచడంలో మెళకువలు పాటించాలి. నూర్చిన ధాన్యంలో 12 శాతం తేమ ఉండేలా చూసుకోవాలి. ధాన్యాన్ని ఎక్కువ కాలం నిల్వ ఉంచకుండా సకాలంలో అమ్ముకాలు చేయాలి. లేకపోతే మిల్లుల్లో బియ్యంగా ఆడించాలి. ఎలుకల సమస్య లేకుండా చూస్తే నష్టాలు ఉండవు. రైతులు ఈ విషయాలను తప్పకుండా పాటించాలి. నిల్వ ఉంచాలనుకునే రైతులు అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలి. లేకపోతే పెద్ద మొత్తం నష్టపోవాల్సి వస్తుంది. **- రాంచందర్ నాయక్, ఏవో, భైంసా**

సమస్యల పరిష్కారానికి హామీ

- సమ్మె విరమించిన మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులు
- 'నమస్తే' కథనానికి స్పందన

నిర్మల్ అర్బన్, జనవరి 7 : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ఐదు రోజులుగా మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులు చేపట్టిన సమ్మెకు అధికారులు దిగివచ్చారు. 'సమ్మె సైరన్.. ఆగిన జీతాలు.. కంపు కొడుతున్న కాలనీలు' అని 'నమస్తే'లో శనివారం వచ్చిన కథనానికి స్పందించారు. ఆదివారం దీక్షా శిబిరానికి చేరుకున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ హైమద్ కార్మికుల సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. దీంతో సమ్మె విరమిస్తున్నట్లు కార్మికులు ప్రకటించారు. సమ్మెకు మద్దతు ప్రకటించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.


కార్మికులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ హైమద్

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

వేంకటేశ్వర ఆలయంలో శ్రీకృష్ణ తులాభారం

శ్రీకృష్ణతులాభారం నిర్వహిస్తున్న పూజరులు

మామడ, జనవరి 7 : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మామడ మండలం పొన్కల్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం స్వీట్లతో శ్రీ కృష్ణతులాభారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతామూర్తుల విగ్రహాలను సుందరంగా అలంకరించారు. అనంతరం కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రామచంద్రాచార్యులు, విజయసారథి, ఆలయ కమిటీ అధ్యక్షుడు పరికిపండ్ల శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దామాజీ సేవలు మరువలేనివి

కుభీర్, జనవరి 7 : నీతీ నిజాయతీకి మారుపేరైన పీఏసీఎస్ మాజీ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ సిద్ధవార్ దామాజీ సేవలు మరువలేనివని కుభీర్ ఎస్ఐ ఎండీ షరీఫ్, పలువురు బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. కరోనా సమయంలో మృతి చెందిన ఇరువురు సోదరులు దామాజీ, సదానంద్ స్మారకార్థం కుభీర్‌లో వారి తనయుడు, బీఆర్ఎస్ మండల నాయకుడు, ఎంకేఎస్ మండలాధ్యక్షుడు సిద్ధంవార్ వివేకానంద మణికంఠ క్రికెట్ టీం ఆధ్వర్యంలో ఆదివారం తాలుకాస్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభించారు. కార్యక్రమంలో పానాజీ విజయ్‌కుమార్, వడ్నం నగేశ్, బోయిడి అభిషేక్, ఎన్నీల నాగేందర్, పుప్పాల పీరాజీ, గంగాధర్, రంజిత్, అనిల్, మల్లేశ్, యోగేశ్, క్రీడాకారులు యువకులు పాల్గొన్నారు.

రేవోజీపేటలో వైద్య శిబిరం

పరీక్షలు చేస్తున వైద్యులు

దస్తురాబాద్, జనవరి 7 : మండలంలోని రేవోజిపేటలో ఆదివారం లైన్స్ క్లబ్ ఆఫ్ జన్నారం ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా రోగులకు షుగర్, బీపీ తదితర పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పురెల్లి కొమురెల్లి, లైన్స్ క్లబ్ జనరల్ సెక్రటరీ వావిలాల రాజేందర్, ట్రెజరర్ ఎనగందుల సురేశ్, నాయకులు లోక శరత్ రెడ్డి, కొమురయ్య, కోల మహేశ్, ముడికే శ్రీనివాస్, సభ్యులు మల్లేశ్, రాజన్న, లచ్చన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పించాలి


ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును సన్మానిస్తున్న నాయకులు

దస్తురాబాద్, జనవరి 7 : యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని విద్యార్థి యువజన సంఘం నాయకులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జును కోరారు. మండల నేతకాని సంఘం ఆధ్వర్యంలో విద్యార్థి యువజన సంఘం నాయకులు ఆదివారం తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి, సన్మానించారు. ఉపాధి కల్పనపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకవెళ్లాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గం కృష్ణ, రాజేందర్, రమేశ్, రాజేందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఓలాలో బోనాలతో మహిళలు

గ్రామ దేవతలకు మొక్కులు

కుంటాల, జనవరి 7 : మండలంలోని ఓలా గ్రామంలో ఆదివారం గౌడ కులస్తులు ఎల్లమ్మ పండుగ జరుపుకున్నారు. నూతనంగా గ్రామంలో విగ్రహ ప్రతిష్టాపన జరుపుకున్న గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. నైవేద్యాలు సమర్పించారు. శంకర్ గౌడ్, శరత్‌గౌడ్, సోమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని గజ్జలమ్మ ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. ఆదివారం కావడంతో పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యేక పూజలు చేసి, మొక్కులను చెల్లించుకునానరు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిజ నిర్ధారణ చేయాలి

ఖానాపూర్, జనవరి 7 : ఉట్నూర్ మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాల ఉపాధ్యాయుడు ప్రతాప్‌సింగ్ ఓ బాలికను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆకారణంగా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడాన్ని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా పట్టణంలోని విశ్రాంతి భవనంలో ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. విద్యాధికారులు న్యాయ విచారణ చేయకుండా కేసు ఎలా నమోదు చేశారని పోలీసులను ప్రశ్నించారు. ఉపాధ్యాయుడు తన సర్వీస్‌ను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. సంబంధిత కమిటీల ద్వారా పోలీసులు నిజ నిర్ధారణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాదవ్ వెంకట్రావ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భూక్యా రాజేశ్ నాయక్, ఉపాధ్యాయ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఉపాధ్యాయ సంఘ నాయకులు

హత్యాయత్నం కేసులో ఒకరి రిమాండ్

ఖానాపూర్ రూరల్, జనవరి 7 : హత్యాయత్నం కేసులో ఒకరిని రిమాండ్ చేసినట్లు ఎస్ఐ లింబాద్రి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఖానాపూర్ మండలం సూర్జాపూర్ గ్రామానికి చెందిన బొమ్మెన శశికాంత్ అదే గ్రామానికి చెందిన సంగర్తి అరుణ్ కుమార్‌తో డబ్బుల విషయమై గొడపడ్డారు. శనివారం జరిగిన గొడవలో అక్కడే ఉన్న అరుణ్, తన తల్లి సుగుణపై శశికాంత్ గొడ్డలితో దాడి చేశాడు. వారికి గాయాలయ్యాయి. దీంతో అరుణ్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిరాయదు చేయగా, కేసు విచారణ చేపట్టి, నిందితుడు శశికాంత్‌ను అరెస్టు చేశారు. మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చారు. మెజిస్ట్రేట్ అతడికి ఆదివారం రోజున రిమాండ్ విధించినట్లు ఎస్ఐ లింబాద్రి తెలిపారు.

సిరిచెల్మ మల్లన్న పండుగ

పూజలు చేస్తున్న భక్తులు

ఖానాపూర్ రూరల్, జనవరి 7 : ఖానాపూర్ మండలం తర్లపాడు గ్రామంలో ఆదివారం సిరిచెల్మ మల్లిఖార్జున స్వామి పండుగ ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లన్నకు అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులు సహకారంతో అగ్ని గుండంలో పూజాలు చేశారు. మహిళలు మల్లన్నకు భోనాలను సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామం నుంచి మహిళలు, పెద్దలు, పిల్లలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

9న మండల సర్వసభ్య సమావేశం

ఖానాపూర్ రూరల్, జనవరి 7 : ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో 9వ తేదీన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ మోహిద్, ఎంపీడీవో బాలె మల్లేశం ఆదివారం ఒక ప్రకటణలో తెలిపారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన ఆయా గ్రామాల అభివృద్ధి పనులపై చర్చ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు తప్పకుండా హాజరుకావాలని ఎంపీపీ తెలిపారు.

శబరిమలైకి పయనం

కుంటాల, జనవరి 7 : మండలంలోని ఆయా గ్రామాల అయ్యప్ప దీక్షాపరులు ఆదివారం శబరి యాత్రకు బయలుదేరి వెళ్లారు. మండల కేంద్రంలో ఉమామహేశ్వర ఆలయంలో గురుస్వాములు జక్కని గజేంధర్ భక్తులకు ఇరుముడి కట్టి, సాగనంపారు. వీరికి కుటుంబ సభ్యులు, భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు.

ఖానాపూర్ రూరల్, జనవరి 7 : ఖానాపూర్ పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో చందు గురుస్వామి ఆధ్వర్యంలో దీక్షాపరులు శబరిమలై యాత్రకు బయల్దేరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పీసుపాటి పాపారావు గురుస్వామి, పిసర రాంచందర్, చందు గురుస్వామి అయప్ప భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

కుంటాల : శబరిమలైకి బయల్దేరుతున్న అయ్యప్ప దీక్షాపరులు